ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -246 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 9 జులై 2025

# సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

## శ్రీశైలం జలాశయం గేట్లెత్తి నీటి విడుదల

- సీమ అభివృద్ధికి ఎన్టీఆర్ నుంచే కార్యక్రమాలు
- ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలరు సాగునీటి సౌకర్యం
- వృధాగా పోతున్న 2వేల టిఎంసిలు వాడుకోవాలి
- శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల
- రైతు సంఘాలతో సమీక్ష..మల్లన్నకు ప్రత్యేక పూజలు
- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు





# ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు

**బ్రెజిల్‌లో ప్రధాని మోదీ - పాక్, చైనాలకు పరోక్షంగా చురకలు**

**బ్రెజిల్ అత్యున్నతపౌర పురస్కారం ప్రదానం**

**బ్రెజిలియా, జులై 8 ఆంధ్ర ప్రగతి**



ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పనికిరావని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని, దాన్ని సమర్థించేవారిని భారత్, బ్రెజిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్, చైనాలను ఉద్దేశించి పేర్కొన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వాతో కలిసి మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈమేరకు స్పష్టం చేశారు. పహల్‌గాం ఉగ్రదాడి సమయంలో భారత్‌కు బ్రెజిల్ మద్దతు ప్రకటించినందుకు ఆ దేశాధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ ఇద్దరు నేతలు పలు అంశాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఆరోగ్యం, ఔషధాలు, అంతరిక్షం, ఆహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు అంశాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. బ్రిక్స్ సమ్మిట్ అనంతరం ప్రధాని మోదీ బ్రెజిలియా చేరుకున్నారు. అల్వరాదా ప్యాలెస్ వద్ద 114 గుర్రాలతో పెరేడ్ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. కాగా ప్రధాని మోదీకి బ్రెజిల్ అధ్యక్షుడు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ద గ్రాండ్ కాలర్ ఆఫ్ ద నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద సదరన్ క్రాస్' ప్రదానం చేశారు.

# రాముడు పుట్టింది నేపాల్‌లోనే

2లో

- శ్రీరాముడి జన్మస్థానంపై మరోసారి నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు
- రాముడు పుట్టింది నేపాల్‌లోనేనని స్పష్టం చేసిన కేపీ ఓలీ
- వాల్మీకి రామాయణమే ఇందుకు ఆధారమని వెల్లడి



# రాష్ట్రాభివృద్ధిపై జగన్ కుట్రలు

- ఎండీసీ బాండ్లు కొనొద్దంటూ
- 200 మంది ఇన్వెస్టర్లకు మెయిళ్లు
- ఏపీఎండీసీ ఇష్యూ ఓవర్ సబ్‌స్క్రైబ్ కావడమే దీనికి నిదర్శనం: పయ్యావుల

2లో



# విశాఖలో 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ క్యాంపస్

## ఏపీ ప్రభుత్వంతో కీలక అవగాహన ఒప్పందం

- విశాఖలో ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు
- మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక క్యాంపస్ నిర్మాణం
- రాబోయే ఐదేళ్లలో 10,000 మందికిపైగా ఉద్యోగాలు
- విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తామన్న మంత్రి లోకేశ్
- రాష్ట్రానికి టాప్-100 ఐటీ కంపెనీలను రప్పిస్తామని వెల్లడి

విశాఖపట్నం **జులై 8 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధికి ఊతమిస్తూ, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటులో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఏఎన్ఎస్ఆర్ (ఏఎన్ఎస్ఆర్) సంస్థ విశాఖపట్నంలో భారీ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. మిగతాది 2లో...




# వ్యక్తిగత దూషణలు తగదు



- ప్రసన్నకుమార్‌రెడ్డిపై పవన్ ఆగ్రహం
- కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు
- వైసీపీ నేతలకు మహిళలను కించపరచడం అలవాటైపోయిందని విమర్శ

2లో

# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం

## సీఎం రాకున్నా పర్లేదు,

**మంత్రులైనా చర్చకు రావాలని కేటీఆర్ డిమాండ్**

- రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమంటూ ప్రెస్ క్లబ్‌కు కేటీఆర్
- ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శ
- అసెంబ్లీలో మైక్ ఇస్తే అక్కడే మాట్లాడతామన్న కేటీఆర్

**జులై 8 ఆంధ్ర ప్రగతి**

రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చెప్పినట్టుగానే చర్చ కోసం మంగళవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌కు చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి తెలంగాణ భవన్ నుంచి ఆయన ప్రెస్ క్లబ్‌కు బయల్దేరడంతో హైదరాబాద్ రాజకీయాల్లో వేడి రాజుకుంది. మిగతాది 2లో...





# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన

న్యూఢిల్లీ, **జులై 8 ఆంధ్ర ప్రగతి** న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు.

మిగతాది 2లో...

# ప్రసన్న వ్యాఖ్యలపై వెల్లువెత్తిన నిరసన

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి పలువురి సంఘీభావం..
- ప్రసన్నను అరెస్టు చేయాలని డిమాండ్
- ఏఎస్పీకి ప్రశాంతిరెడ్డి ఫిర్యాదు..
- చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: మహిళా కమిషన్

2లో



# వ్యక్తిగత దూషణలు తగదు

## ప్రసన్నకుమార్‌రెడ్డిపై పవన్ ఆగ్రహం

అమరావతి, **జులై 8 ఆంధ్ర ప్రగతి**

నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం దారుణమని, ఇలాంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "మహిళలపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడటం వైసీపీ నేతలకు ఒక అలవాటుగా మారిపోయింది. ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవి" అని ఆయన పేర్కొన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని జనసేనాని స్పష్టం చేశారు. గతంలో శాసనసభలోనూ వైసీపీ నేతలు ఇలాగే ప్రవర్తించారని, అందుకే ప్రజలు ఎన్నికల్లో వారికి సరైన బుద్ధి చెప్పారని పవన్ గుర్తుచేశారు. మహిళలను కించపరిచే ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు అందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి రాజకీయాలను రాష్ట్రంలోని మహిళా సమాజం మరోసారి తిప్పికొడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

# రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధం

ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన సాగిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచిస్తోందని అన్నారు. రైతు రుణమాఫీ, బోనస్ వంటి కీలక అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎంను ఎన్నోసార్లు ఆహ్వానించామని గుర్తుచేశారు. "అసెంబ్లీలో చర్చిద్దామంటే మాకు మైకు ఇవ్వరు. కనీసం ప్రెస్ క్లబ్‌లోనైనా చర్చకు రావాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో ఉన్నారని తనకు తెలిసిందని, ఆయన హాజరుకాలేకపోతే మంత్రులనైనా చర్చకు పంపాలని కేటీఆర్ సూచించారు. సీఎంకు వీలైన మరో తేదీ, ప్రదేశం చెప్పినా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో తమ మైక్ కట్ చేయకుండా మాట్లాడే అవకాశం ఇస్తే అక్కడే చర్చించడానికి కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు.

## విశాఖలో 10 వేల ఉద్యోగాలతో

# ఏఎన్ఎస్ఆర్ క్యాంపస్

మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రానున్న ఐదేళ్లలో 10,000 మందికి పైగా నాణ్యమైన ఉద్యోగాలు లభించనున్నాయి.
మంగళవారం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏఎన్ఎస్ఆర్ సంస్థ సీఈఓ లలిత్ అహూజా మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం వంటివి విశాఖలో మేళవించి ఉన్నాయి. ఇవి అద్భుతాలు సృష్టించేందుకు దోహదపడతాయి. మా ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక సంస్థలకు విశాఖను ఒక ప్రధాన గమ్యస్థానంగా మారుస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిభావంతులను ప్రపంచ స్థాయి కంపెనీలతో అనుసంధానించడంలో తమ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

**విశాఖను జీసీసీ రాజధానిగా మారుస్తాం: మంత్రి లోకేశ్**

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం



చేశారు. "రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్నది మా లక్ష్యం. ఇందులో కేవలం ఐటీ, జీసీసీ రంగాల్లోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఈ ఉద్యమాన్ని విశాఖ నుంచే ప్రారంభించాం" అని అన్నారు. వ్యాపారానికి అనుకూలమైన బెంగళూరు, ఆహ్లాదకరమైన జీవనశైలికి ప్రసిద్ధి చెందిన గోవా నగరాల మేలు కలయికగా విశాఖను తీర్చిదిద్దాలన్నది తమ విధానమని లోకేశ్ వివరించారు.
రాష్ట్ర ఆర్థిక వృద్ధి వ్యూహంలో జీసీసీల పాత్ర అత్యంత కీలకమని, అందుకే వాటిని వ్యూహాత్మక హబ్‌లుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. "ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలకు ఎకరా 99 పైసలకే భూములు కేటాయించాం. దీని ద్వారా మా 5 లక్షల ఉద్యోగాల లక్ష్యంలో ఇప్పటికే 12 శాతం నెరవేరింది. త్వరలోనే దేశంలోని టాప్-100 ఐటీ కంపెనీలను ఏపీకి రప్పించాలన్నదే మా సంకల్పం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమెరికా వెలుపల గూగుల్ సంస్థ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను విశాఖలో నిర్మిస్తోందని, దేశంలోనే అతిపెద్ద డేటా సిటీని కూడా ఇక్కడ అభివృద్ధి చేస్తున్నామని గుర్తుచేశారు. కేవలం ప్రోత్సాహకాలే కాకుండా, జీసీసీల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చి, క్లౌడ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి కోర్సుల్లో నైపుణ్యాలను పెంచేందుకు పలు కంపెనీలతో కలిసి పనిచేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో విశాఖకు ప్రపంచ స్థాయి కనెక్టివిటీ పెరుగుతుందని, ఈ నగరాన్ని ప్రపంచ జీసీసీ నూతన రాజధానిగా మార్చేందుకు చేస్తున్న తమ కృషిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

**శ్రీశైలం జులై 8 ఆంధ్ర ప్రగతి**

రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోష కరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణా మమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఈనెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ విధించా. ఈనెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట.. అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం అన్నారు. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. దీంతో రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుంది. రాయలసీమకు నీళు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. పాలిష్డ్ రైస్ తిని చాలామంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారు.



ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు.. చిరుధాన్యాలు తింటున్నారు. కూరగాయలు, పండ్ల వినియోగం క్రమంగా పెరుగుతోంది. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు. ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీ-న్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉచిత బస్సుల ప్రయాణం కేవలం జిల్లాకే పరిమితం అన్నారు. ఆయా జిల్లాల్లో మాత్రమే మహిళలకు తిరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు- ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# రాముడు పుట్టిందినేపాల్‌లోనే

## శ్రీరాముడి జన్మస్థానంపై మరోసారి నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు

**జులై 8 ఆంధ్ర ప్రగతి**

నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ మరోసారి శ్రీరాముడి జన్మస్థలంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీరామచంద్రుడు భారతదేశంలోని అయోధ్యలో కాకుండా, తమ దేశమైన నేపాల్‌లోనే జన్మించారని ఆయన పునరుద్ఘాటించారు. ఖాట్మండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వాదనను వినిపించారు. తాను సొంతంగా ఈ మాటలు చెప్పడం లేదని, వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే ఈ విషయం చెబుతున్నానని కేపీ ఓలీ స్పష్టం చేశారు. రాముడు పుట్టిన నిజమైన ప్రదేశం నేపాల్‌లోనే ఉందని, ఈ నిజాన్ని ప్రచారం చేయడానికి ప్రజలు ఏమాత్రం వెనుకాడొద్దని ఆయన పిలుపునిచ్చారు. గతంలో 2020లో కూడా ఓలీ ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమ దేశంలోని చిత్వాన్ జిల్లా థోరి ప్రాంతమే అసలైన అయోధ్య అని, అక్కడే రాముడు జన్మించారని అప్పట్లో పేర్కొన్నారు. కేవలం రాముడే కాకుండా, శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని ఓలీ తాజాగా తెలిపారు. ఇతిహాసాల్లో పేర్కొన్న పలు ప్రదేశాలు ప్రస్తుతం నేపాల్‌లోని సున్‌సారి జిల్లాలో ఉన్నాయని ఆయన అన్నారు.

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# రాష్ట్రాభివృద్ధిపై జగన్ కుట్రలు

## ఎండీసీ బాండ్లు కొనొద్దంటూ 200 మంది ఇన్వెస్టర్లకు మెయిళ్లు: పయ్యావుల

అమరావతి, **జులై 8 ఆంధ్ర ప్రగతి**రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ కుట్రలు చేస్తున్నారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. జగన్‌కు తోడు మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గంటల తరబడి ప్రెస్‌మీట్లు పెడుతూ రాష్ట్రాభివృద్ధిపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు బ్రాండ్ ఏపీని ప్రత్యక్షంగా నాశనం చేసి, ఇప్పుడు తప్పుడు ట్వీట్లతో, విష ప్రచారాలతో పరోక్షంగా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) బాండ్ల జారీ ద్వారా రూ.9వేల కోట్ల రుణం సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అయితే ఈ బాండ్లను ఎవరూ కొనకుండా జగన్‌తోపాటు వైసీపీ నేతలు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, ఉదయ భాస్కర్ అనే మరో వ్యక్తి ఎలాంటి కుట్రలు పన్నారో, వాటిని ప్రభుత్వం ఎలా అధిగమించిందో వివరించారు. "జర్మనీలో ఉద్యోగం చేసే ఉదయ్ భాస్కర్ అనే వ్యక్తి ద్వారా ఏపీఎండీసీ ఇష్యూ చేసే బాండ్లు కొనొద్దంటూ 200 మందికి పైగా ఇన్వెస్టర్లకు మెయిళ్లు పెట్టించారు. వీటిని ఆ ఇన్వెస్టర్లు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఏపీఎండీసీ బాండ్ల వ్యవహారంపై వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డితో హైకోర్టులో పిల్ వేయించారు. విషయం కోర్టు పరిధిలో ఉందని, పెట్టుబడులు పెట్టొద్దని ఇన్వెస్టర్లకు మరోసారి మెయిళ్లు పంపారు. కోర్టులో ఉండగా బాండ్ల జారీపై ముందుకెలా వెళ్తారంటూ రోతపత్రికలో రాతలు రాశారు. వాటిపై బుగ్గన ప్రెస్‌మీట్లు, జగన్ ట్వీట్లు చేసి, మళ్లీ వాటిని ఇన్వెస్టర్లకు పంపించారు. అయినప్పటికీ చంద్రబాబు ప్రభుత్వంపై ఇన్వెస్టర్లు విశ్వాసం కోల్పోలేదు. ఈ బాండ్లకు పెట్టుబడులు రాకూడదని జగన్ విశ్వప్రయత్నాలు చేసినా ఎండీసీ ఇష్యూ ఓవర్ సబ్‌స్క్రైబ్ అవడం చంద్రబాబు ప్రభుత్వంపై వారికున్న విశ్వాసానికి ప్రతీక" అని పయ్యావుల పేర్కొన్నారు.

# ప్రసన్న వ్యాఖ్యలపై వెల్లువెత్తిన నిరసన

నెల్లూరు **జులై 8 ఆంధ్ర ప్రగతి**

నెల్లూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మపై మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నెల్లూరు జిల్లావ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. నెల్లూరులో మాజీ మేయర్ భానుశ్రీ నేతృత్వంలో మహిళలు నిరసన ప్రదర్శన చేశారు. ప్రసన్నను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కోవూరులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రసన్నను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐ సుధాకరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రసన్న వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.
సంస్కారంలేని ప్రసన్నను ప్రజాజీవితం నుంచి బహిష్కరించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్యను కలిసి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రసన్న హయాంలో జరిగిన గ్రావెల్ దోపిడీ, అవినీతి, అక్రమాల గురించి మాట్లాడుతుంటే.. మహిళనని కూడా చూడకుండా నోరు పారేసుకున్న ప్రసన్నను చట్టపరంగా ఎదుర్కొంటానని హెచ్చరించారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైయస్సార్.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 08:** అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైసీపీ మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి పురస్కరించుకొని, రైతు సేవ కేంద్రం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన అపర భగీరథుడు డాక్టర్ వైఎస్సార్ అని అన్నారు.రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దేనని అన్నారు.అపరభగీరతుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలు గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించేవారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు.ప్రతి పేదవాడి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి ఉన్నారని రాష్టం లో మైనారిటీ లకు 4% రిజర్వేషన్ తెచ్చింది రాజశేఖర్ రెడ్డి అని అపదలో ఫోన్ చేస్తే 108,104 కుయ్ కుయ్ అంటు ప్రతి గ్రామంలో పేదల చెంతన ప్రత్యేక్షం అవుతున్నయంటే వైయస్సార్ చలువే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,గాజులపల్లె వైసిపి నేత కొండా మధుసూదన్ రెడ్డి,కందుల రఘురాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.




**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 08:** భవిష్యత్ తరాల మేలు కోసం సామాజిక బాధ్యతగా ప్రతి ఒకరూ మొకలు నాటాలని గాజులపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ హుస్సేన్ భాష పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.పచ్చని చెట్లు ప్రకృతి ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా వీటి ద్వారా ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి రైతులు భీమా నమోదు చేసుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 08:** రైతులు వరికి ఎకరాకు రూ.800 ప్రీమియం చెల్లించి ఆగస్టు 15లోగా కామన్ సర్వీస్ సెంటర్లలో పంట బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ చెన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడిఏ చెన్నయ్య మాట్లాడుతూ..మినుము పంటలో బెట్ట పరిస్థితులు ఉన్నప్పుడు లీటర్ నీటికి రెండు గ్రాముల యూరియా కలుపుకొని పిచికారి చేస్తే పంటను బెట్ట పరిస్థితుల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు వరి పంటలో ఎకరాకు 20 కిలోల ముడి జింకు వాడాలని, పైపాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదన్నారు.వరి పంటలో సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించి మానవాళి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు వెంటనే కౌలు కార్డులు తీసుకోవాలని, అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి సమస్యలు ఉన్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి గ్రీవెన్స్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఏఐసీ ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహానేత డాక్టర్ వైయస్సార్ జీవితాన్ని
# ఆదర్శవంతమైన పాలనను కొనసాగిద్దాం..!
### మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 08:** దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్సార్ జీవితాన్ని ఆయన చేసిన ఆదర్శవంతమైన పాలనను వైయస్సార్ పార్టీ కొనసాగించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటర్లో ఏర్పాటు చేయబడిన డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్ , వైస్ చైర్మన్లు, వైఎస్ఆర్సిపి జిల్లా విభాగం సభ్యులు , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు ,సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని పూలమాలలు సమర్పించారు. ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా నాయకుడు మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ అందరికి స్ఫూర్తి దాత అని మహనీయుని జీవితాన్ని ఆయన చేసిన సుపరిపాలన స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన డాక్టర్ వైఎస్ఆర్ హయంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108,104, ఫీజు రీయింబర్స్మెంట్ ఇలా అనేక సంక్షేమ పథకాలు మరచిపోలేని విధంగా నిలిచిపోయా అన్నారు. డాక్టర్ వైయస్సార్ పరిపాలనను స్ఫూర్తిగా తీసుకొన్న ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పాలనను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. రాష్ట్రంలో వైద్య విద్యను పేద ప్రజలకు చేరువ చేయటానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ వైఎస్ఆర్ పేరుతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తే వాటిలో 12 కళాశాలలను నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వెనుకకు నెట్టివేసిందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న 5 మెడికల్ కళాశాలను కూడా నిర్వీర్యం చేసేందుకు వాటిని ప్రైవేటు వారికి అప్పజెప్పే ప్రయత్నాలను చేస్తున్నారని అన్నారు. ఇటువంటి దుర్మార్గమైన విధానాలను కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్నదని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు డాక్టర్ వైఎస్ఆర్ పేరును తీసివేయాలని దుర్మార్గపు ఆలోచనలు చేయడం సరికాదన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ఆర్ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పనిసరి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 08:** ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి,ఆ సమయంలో వారు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి పోతాయని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భగవాన్ దాస్ అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బదిలీ ఉద్యోగులకు వీడుకోలు సభ ఏర్పాటు చేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా తన కర్తవ్యాన్ని పాద దర్శకంగా నిర్వహించినప్పుడు ఆ ఉద్యోగి చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోతారన్నారు.ఎంపీహెచ్ఈవో హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ..ఏ ఉద్యోగైనా తమ విధుల పట్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఒడిదుడుకులను అధిగమించి నిబంధనలను అనుగుణంగా వ్యవహరిస్తే, ఆ ఉద్యోగం ఎక్కడికి వెళ్లినా రాణించగలరన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు కార్తికేయ, ఎంపి హెచ్ ఈఓ జగదీష్, పి హెచ్ ఎస్ అమీనబి, సికిందర్, ఆరోగ్య కార్యకర్త భార్గవి, అరుణ, స్వరూప, ఆరోగ్య కార్యకర్తలు , ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ మహానంది మండల మహాసభలకు తరలిరండి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 08:** బుక్కాపురం గ్రామంలో జరుగు సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు పిలుపునిచ్చారు. మహానంది గ్రామంలో మహానందిశాఖమహాసభలను బి. గురుమూర్తి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ. మహానంది మండలం అర్హులైన నిరుపేదలకు సాగు భూములు ఇళ్ల స్థలాలకి భూ పోరాటల ద్వారా గ్రామాలను నిర్మించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతి పేదవాడికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలు ఇస్తామని సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పిన విధంగానే మహానంది మండలంలో అరులైన నిరుపేదలు వందలాదిమంది స్వీయ అర్జీలతో రెవెన్యూ అధికారులకు అందజేయడం జరిగిందని భూస్వాములు ఆక్రమించుకున్న పట్టించుకోకపోవడంతో రాబోయే కాలంలో ప్రభుత్వ భూములను ఎర్రజెండాలు పాతి భూ పోరాటాల ద్వారా నిరుపేద ప్రజలకు అందజేస్తామని సి పీ ఐ నాయకులు తెలిపారు.

## ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తాం.!
### నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 08:** నంద్యాల టౌన్ 4 వార్డ్ లో ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 4 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మజీద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లి పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి వారి వద్ద నుండి సలహాలు సూచనలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి టీడీపీ అనే కార్యక్రమం ద్వారా నంద్యాల ప్రజలతో నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని తెలియజేయడం జరిగిందన్నారు. చంద్రన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అద్భుతంగా చేరువయ్యాయని ఇచ్చిన హామీను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కి వార్డు ప్రజలు తమ పూర్తి మద్దతు అందించి ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు.గతంలో నంద్యాల ప్రజలకు ఎదురైన సమస్యలు ఇప్పుడిప్పుడే పరిష్కారమవుతున్నాయని, చంద్రన్న ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్న నమ్మకం ప్రతి కుటుంబంలో కనిపిస్తోందని కూటమి ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఆదరిస్తున్న ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కామిని మల్లికార్జున , ఉప్పరి సురేష్ కుమార్ , మాజీ కౌన్సిలర్ కృపాకర్ , నంద్యాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దియ్యాల రంగ ప్రసాద్, భాషా ఖాన్, బింగుమల్ల సుబ్బలక్ష్మయ్య , రెహమాన్, బింగుమల్ల శ్యామ్, రమేష్ , చిన్న యూసుఫ్, చిన్న సలాం, అల్లా బకాష్ , ఆనంద్ కుమార్, ఉస్మాన్, మాధవరావు, షఫీ ఉల్లా , ఖాజా హుస్సేన్, సోహెల్ , దివాకర్ , గంగాధర్, రామసుబ్బయ్య , పెద్ద సలాం, త్రివేది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశా'జ్యోతి',!
### -ప్రత్యామ్నాయ పాలనకు తరగని కీర్తి జ్యోతిబసు.




**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జూలై 08:** అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి దివంగత మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ సమావేశ హాలులో మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిబసుకు 111 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా నాయకులు ఎం.రాము నాయక్, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ తో కలిసి పూమాలలు వేసి నివాళ్లు అర్పించి మాట్లాడారు. 23 ఏళ్ల పాటు వరసగా ఒక రాష్ట్రాన్ని పాలించిన మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు, మార్క్సిస్ట్ యోధుడు జ్యోతిబసు అన్నారు. దేశంలోనే పేదలకు భూ పంపిణీ చేసిన మొట్టమొదటి రాష్ట్రం పశ్చిమబెంగాలని, అలాగే దేశ ప్రజలకు ఒక దశా దిశా దిక్సూచి చూపిన వ్యక్తి జ్యోతిబాసు అని ప్రధానమంత్రి పదవిని త్రు ణపాయంగా వదులుకున్న మహోన్నత వ్యక్తిని అన్నారు. తన తుది శ్వాస విడిచే వరకు మార్క్సిస్టు పార్టీ ఉద్యమ అభివృద్ధి కొరకు పని చేశారని, జ్యోతిబసు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత,ప్రజలు ముందుకు రావాలన్నారు. అలాగే ఆయన ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మాబాష, సీనియర్ పాత్రికేయులు జోసెఫ్ చంద్రశేఖర్, పార్టీ పట్టణ నాయకులు ఏ. సురేంద్ర, జి నాగేశ్వరరావు,వీరన్న , బిఎస్ వలి, గణపతి, పాలశివుడు, సాయి, ప్రశాంత్,శీను,జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రక్తదానంశిబిరం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జులై 08:** దివంగత నేత ముఖ్యమంత్రి డా.వై ఎస్సార్ 76వ జయంతిని పురస్కరించుకొని నంద్యాలలో వైఎస్సార్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ప్రతాన్రెడ్డి అధ్యక్షతన రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి హాజరై ముందుగా డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, కేక్ కట్ చేశారు.రక్తదానం చేసిన 30 మంది న్యాయవాదులకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సర్టిఫికెట్లను అందించడం జరిగింది కార్యక్రమంలో నంద్యాల జిల్లా లీగల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి,అడ్వకేట్ మాధవరెడ్డి, వివేకానంద రెడ్డి ,తిమ్మారెడ్డి ,శ్రీనివాసులు రామసుబ్బయ్య, అంబేద్కర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు లో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం.



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జులై 08:** నంద్యాల జిల్లా లోని నందికొట్కూర్ నియోజకవర్గంలో మంగళవారం నాడు వైఎస్ఆర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో “బాబు షూరిటీ –మోసం గ్యారెంటీ “ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం అవుతున్న చంద్రబాబు చెప్పిన “సూపర్ సిక్స్” పథకాలలో ఏ ఒక్కటి సక్రమంగాఅమలు చేసిన దాఖలు కనిపించడం లేదు ప్రజలను మోసం చేయడం తప్ప ప్రజలకు మంచి చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు మహిళల ఉచిత బస్సు కనిపించడం లేదు ఇలాగా కూటమి ప్రభుత్వం గురించి చెప్పుకుంటూ వెళితే పథకాలు నెరవేర్చే సమయానికి ఏదో ఒక కారణం చెప్పి వాటిని గాలికి వదిలేయడం జరుగుతుంది అని ఎమ్మెల్సీ ఇసాక్ భాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ కాటసాని రాంభూపాల్ రెడ్డి నందికొట్కూర్ నియోజకవర్గం డాక్టర్ సుధీర్ బాబు మరియు నందికొట్కూర్ జడ్పి చైర్మన్ పాపి రెడ్డి మరియు వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఢీకొట్టిన స్కూల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి కోయిలకుంట్ల జులై 08:** విద్యార్థి నీ బస్సు తో ఢీకొట్టిన కోయిలకుంట్ల వికాస్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల ఇన్చార్జి ముడవత్ రవీంద్ర నాయక్, డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ.. కోయిలకుంట్ల పట్టణంలో వున్న వికాస్ స్కూల్ కి చెందిన బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా కొత్తపల్లె ప్రభుత్వ స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థి ను ఆ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థిని యాక్సిడెంట్ చేయడం జరిగిందని ఈ ప్రమాదానికి ముఖ్య కారణమైన బస్సు డ్రైవర్ పై మరియు స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జిల్లా రవాణా శాఖ అధికారి తనిఖీలు మర్చిపోవడం వల్లనే స్కూల్ బస్సులు ప్రమాదాలకు గురి అవుతున్నాయని, బస్సు డ్రైవర్లు ఓవర్ స్పీడ్ తో అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని తిప్పుతూ విద్యార్థుల మృతులకు కారణం అవుతున్నారని ఇటువంటి నిర్లక్ష్యం వహిస్తున్న డ్రైవర్లపై మరియు ఆ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అదేవిధంగా వికాస్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని లేని పక్షంలో వికాస్ స్కూల్ ఎదుట ఆందోళనలకు సిద్ధం అవుతామని వారు వారు డిమాండ్ చేశారు.

## బనగానపల్లెలో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



**బనగానపల్లె జులై 08 ఆంధ్ర ప్రగతి** నంద్యాల జిల్లా బనగానపల్లెలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే కాటసాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పార్టీ నాయకులు కార్యకర్తలతో వైయస్సార్ పార్టీ కార్యాలయం నుండి నవాబు కూడలి వరకు భారీ ర్యాలీగా వెళ్లి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రక్తదాన శిబిరం,ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ... దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సందర్భంగా ప్రవేశపెట్టిన రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ విద్యార్థులకు ఉన్నత చదువు కోసం ఫీజు రిమెంబర్స్, పేదల కార్పొరేట్ వైద్యం అందించేలా ఆరోగ్యశ్రీ, మనిషి ఆరోగ్య ప్రమాదంలో ఉంటే 108 సర్వీస్ లాంటి మహోన్నతర పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్సార్ కు చెందుతుందని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కొని యడారు

# మొహరం వేడుకల్లో దళితుడిపై దాడి చేసినవారిని రిమాండ్ కు తరలించాలి.



**ఆంధ్ర ప్రగతి ఏమ్మిగనుర్ జూలై 08:** నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్ మరియు ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షుడు ప్రసన్న కుమారులు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన బాధితుడిని పండ్లు బ్రెడ్లు ఇచ్చి పరామర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జరిగిన మొహర్రం వేడుకల్లో పెద్ద కడబూరు మండలం హెచ్ మురవణి గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా అదే గ్రామానికి చెందిన మాదిగ సిందాల వెంకటరాముడు అలాయి బలాయి ను చూడటానికి వెళ్ళగా అక్కడే ఉన్నటువంటి బోయ కులస్తులు అయిన బోయ వీరేష్ మరియు బోయ లసుమన్న ఇద్దరు కలిసి వెంకటరాముడును మాదిగ నా కొడకా నీకెంత ధైర్యం మా వీధికే వచ్చి మా ఇళ్ళ ముందు అలాయి బలాయి ను చూస్తావా అంటూ కుల దురహంకారంతో గర్వంతో విచక్షణ రహితంగా గొడ్డును బాదినట్లు బాధి దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో వెంకటరాముడుకు తలకు చేతులకు మోకాళ్ళకు మూగ గాయాలు మరియు రక్త గాయాలు కావడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా మొహర్రం వేడుకల్లో పీర్ల పండుగ సందర్భంగా కుల మతాలకు అతీతంగా అందరూ కూడా దీనిలో పాల్గొనవచ్చు కానీ కొందరు కుల అహంకారంతో మాదిగలపై దాడి చేయడం ప్రతి సంవత్సరం కూడా చూస్తూనే ఉన్నాం నిన్నటి సంవత్సరమున కోటికల్ లో ఇదే సమయంలో దాడి జరగడం అలాగే మంత్రాలయం మండలం సింగరాజు పల్లి లో మరొక ఘటన ఇలా ప్రతి సంవత్సరం కూడా ఎక్కడో ఒకచోట దళితులపైన దాడి చేయడం అనేది జరుగుతూనే ఉంది పోలీసు వారు వీరిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయకపోవడం వీరిని రిమాండ్ కు తరలించకపోవడం ద్వారానే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అని వారు దుయ్యబట్టారు. కాబట్టి పోలీసులు ఇటువంటివారు పైన ఉక్కు పాదం మోపి కేసులు నమోదు చేసేంతవరకు ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. వెంకటరాముడు పై దాడి చేసిన వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితునికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని లేని పక్షంలో దళిత ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఇంకా తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప ఎమ్మిగనూరు తాలూకా మహిళా అధ్యక్షురాలు జయమ్మ నాగలాపురం రాజు మాల మహానాడు రాష్ట్ర నాయకుడు మాల ఉసేని జయ రాముడు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పోలంబడి కార్యక్రమం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08:** చాపిరేవుల మరియు పాండురంగాపురం గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు శ్రీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది. కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, నంద్యాల శ్రీ ఆంజనేయ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి సాగుకు ముందు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ లేదా పిల్లి పెసర లేదా మినుము సాగు చేయాలని దీనివలన భూమిలో కర్బన శాతం పెరిగి నేల సారవంతం అవుతుందని తెలిపారు.అలాగే సాలు వరి సాగు చేయటం వలన సేద్యం ఖర్చులు తగ్గించి వచ్చునని తెలిపారు. అలాగే కౌలు రైతులందరూ తప్పకుండా పంట సాగుదారు హక్కు పత్రాలు కలిగి ఉండాలని ఇందుకుగాను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి ఈ పత్రాలు పొందగలరని తెలియజేశారు. పంటలు సాగు చేసిన రైతులందరూ వారి పంటలకు పంటల బీమా చేయించుకోవాలని, ఇందుకుగానో వరి పంటకు అయితే రైతు వాటా కింద ఎకరాకు 800/-, మొక్కజొన్నకు ఎకరాకు 660/-, మినుముకు ఎకరాకు 190/-, మిరప పంటకు ఎకరాకు 2880/- చెల్లించాలని ఇంకా పూర్తి వివరాలు కొరకు రైతు సేవ సిబ్బందిని కలవాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద్ రావు మాట్లాడుతూ.. నంద్యాల మండలంలో మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం పెరుగుతుందని, ప్రస్తుతం సాగు చేసిన మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, అందుకుగాను పొలంలో ఎకరాకు 6 లింగకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, అక్కడక్కడ పక్షిస్తావారాలు ఏర్పాటు చేసుకోవాలని, మొదటిదశలో లీటరు నీటికి 5 మి.లీ వేపనూనె పిచికారి చేసుకోవాలని, పురుగు ఉధృతి అధికంగా ఉన్నచో ఏమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతులు ఎరువులు మరియు పురుగుమందులు విచక్షణారహితంగా వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు సాగు చేయాలని, అలాగే నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాల లింగమయ్య, ఆత్మ బి.టి. య%శీ%. ఉమామహేశ్వరీ, రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీనివాస్, మమత మరియు రైతులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన నంద్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 08:**

నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య నిర్వహించిన కార్యక్రమానికి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నంద్యాల సాయిబాబా నగర్ ఆర్చి ఎదురుగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన నంద్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో డాక్టర్ వైఎస్ఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రావడంతోనే తమకు అత్యంత ప్రాధాన్యతా విషయంగా వ్యవసాయ రంగం ఉంటుందని స్పష్టపరుస్తూ...తదనుగుణ వివిధ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ద్వారా అటు ప్రజలకు,ఇటు అధికారులకు స్పష్టమైన సంకేతాన్ని ఇవ్వడమే కాకుండా అందుకు తగ్గ దిశా నిర్దేశం కూడా చేశారు.నాటి గౌరవ సీఎం డాక్టర్ వైయస్సార్ ఆదేశాల మేరకు వ్యవసాయంపై... ముఖ్యంగా వివిధ రకాల వ్యవసాయ పాలసీల మీద రైతుల ఆత్మహత్యల మీద,వ్యవసాయ రుణాల మీద తరచూ రివ్యూ మీటింగులు,సదస్సులు,చర్చలు జరిగేవి. వ్యవసాయాన్ని ఎలా లాభసాటిగా తీర్చిదిద్దాలో, వివిధ వ్యవసాయ రంగ సమస్యలను,సవాళ్లను ఎలా అధిగమించాలో, నూతన విధానాలను,పద్ధతులను ఏ విధంగా రూపొందించుకోవాలనే విషయాలపై వివిధ రాష్ట్రాల పాలసీలనే కాకుండా,అంతర్జాతీయ స్థాయి పరిణామాలను,మార్పులకు సంబంధించి విస్తృతంగా అధ్యయనాలు జరిగేవి.ఎమ్మెస్ స్వామినాథన్ లాంటి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేసేవారు వ్యవసాయ రంగంపై డాక్టర్ వైయస్సార్ కున్న అనురక్తి,ఆసక్తి అత్యంత సహజమైనవి. వ్యవసాయ రంగాన్ని అంతగా ప్రేమించారు. కనుకనే వారున్న అత్యంత తక్కువ కాలంలోనే అన్ని రైతు అనుకూల పాలసీలు తయారు చేయడమే కాకుండా జలయజ్ఞం లాంటి విస్తృతమైన దీర్ఘకాల పనులను కూడా చేపట్టడం జరిగింది. రైతు సంక్షేమం పట్ల తిరుగులేని కమిట్మెంట్, సహజ అపేక్ష రైతుల హృదయాల్లో తిరుగులేని నాయకుడిగా వైఎస్ఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోయేటట్లు చేసింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎన్నో కార్యక్రమాలను ప్రారంభించి ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాజశేఖర్ రెడ్డినేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిజమైన రాజశేఖరెడ్డి రాజకీయ వారసులు ము జగన్ మోహన్ రెడ్డి ఆస్తికి వారసులు అని వారు అన్నారు నేడు ఆయన కుమార్తె పిసిసి అధ్యకారాలు గా కాంగ్రెస్ పార్టీ పెద్దలు నియమించారుఆమె తండ్రి మాదిరి పార్టీ లో రాహుల్ గాంధీ ని ప్రధాని గా చేసేవరకు శ్రమిస్తోంది అన్నారు నేడు వైయస్సార్ జన్మదినం - ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ,జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, జిల్లా సెక్రెటరీ చాబోలి సలాం, సీనియర్ మైనారిటీ నాయకులు అహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 9 జులై 2025

# పేద ప్రజలకు అండా ఎర్రజెండా.!

## దేశ స్వాతంత్ర పోరాటంలో సీపీఐ కార్యకర్తల బలిదానాలు చరిత్రలో మరువలేనిది. - పి.రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08:**
నంద్యాల పట్టణంలో సిపిఐ 17 వ పట్టణ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. పట్టణంలోని శ్రీనివాస నగర్ నుండి రామకృష్ణ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీగా వచ్చి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యస్ బాబాఫకృద్దీన్ ఎర్రజెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు, సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫకృద్దీన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి రామచంద్రయ్య మాట్లడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో సీపీఐ కార్యకర్తల బలిదానాలకు ఒక ప్రత్యేకత ఉందన్నారు.
దేశంలో వెట్టిచాకిరీ రూపుమాపాడంలో సీపీఐ పార్టీ కృషి ఎనలేనిదన్నారు. దేశంలో బ్యాంకులను జాతీయీకారణ చేయించిన ఘనత సీపీఐ దన్నారు. దేశానికి రాష్టపతిని, ప్రధానమంత్రిని అందించిన ఘన చరిత్ర నంద్యాలకు ఉందన్నారు. విద్యుత్తు స్మార్ట్ మీటర్లను అందించే కాంట్రాక్టును మోడీ అప్తమిత్రుడైన ఆదానికి ఇవ్వడం జరిగిందన్నారు. రాష్టంలో కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అందించడంలో పూర్తిగా విఫలమైందాన్నారు. కే రామాంజనేయులు మాట్లడుతూ డిశంబర్ 26 వ తేది నాటికీ దేశంలో 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన పార్టీలలో 2 వ పార్టీ సీపీఐ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ దేశ జనాభ లో 30% ప్రజలు దరిద్ర్యరేఖకు దిగువన ఉన్నారన్నారు. బిజెపి ప్రభుత్వం వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగలు ఇస్తామని నేటికీ ఎన్ని ఉద్యోగలు ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతులకు తాము పండించిన పంటలకు సరియైన గిట్టుబాటు కల్పించాలేదన్నారు. కార్పొరేట్ శక్తులకు మాత్రం లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నారన్నారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు అణిచివేయడంలో మోడీ పూర్తిగా విఫలమాయ్యారన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును పక్కన పెట్టి ఇప్పుడు పోలవరం, బాణాకచర్ల అని అయన కమిషన్ల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతూ ప్రజలను భయాందోళనలకు గురుంచేస్తున్నరన్నారు. రంగనాయుడు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికి ఉచిత బస్సు పథకం, ప్రతి మహిళాకు నెలకు రు 15 వందల రూపాయలు పథకాన్ని ప్రారంభించ లేదన్నారు.
నంద్యాల పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ వెనక ఉన్న 4 ఎకరాలు భూమిని కబ్జా చేయడానికి అధికార ప్రతిపక్ష నాయకుల అనుచరులు ప్రయత్నిస్తున్నారన్నారు. నంద్యాల జిల్లాలో అధికార పార్టీ నాయకులు వారిలో వారే గొడవపడుతున్న రన్నారు.
ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు నివాసయోగ్యమైన స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఇవ్వకుంటే ఈనెల 30,31 వ తేదిన జిల్లా మహాసభ అనంతరం నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహారదీక్ష చెప్పడతమని ఈ సందర్భంగా ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఎస్ బాబాఫకృద్దీన్ మాట్లడుతూ నంద్యాల పట్టణంలో బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తూ న్నారు. ఆ ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలా పంచాని పక్షంలో అభూమి లో ఎర్రజెండాలు పాతి తామే పేదలకు పంచుతామన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు మురళీధర్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, మహిళ సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, మహిళా నాయకురాలు షబానా మున్ని వరాలు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య లక్ష్మీదేవి సరోజమ్మ స్వరూప గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

మహాసభ అనంతరం నంద్యాల పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పట్టణ కార్యదర్శిగా కే ప్రసాద్ సహాయ కార్యదర్శులుగా భూమిని శ్రీనివాసులు, లక్ష్మీదేవి మరియు 35 మంది కమిటీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది.

## కుందు నదిలో పేరుకుపోయిన గుర్రపు డెక్క మొక్కలను తొలగించండి.

# మూగ జీవాల ప్రాణాలు కాపాడండీ.!

**13 బర్రెలు గుర్రపు డెక్క మొక్కల చిక్కులో పడి మృతి చెందడం భాదాకరం.**

**ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు.**

**మృతి చెందిన 13 బర్రెలకు రాష్ట ప్రభుత్వం ఎక్షేషియా (నష్ట పరిహారం) చెల్లించాలి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 08:**
నంద్యాల మండలం మూల సాగరం గ్రామానికి (కాలనీ) చెందిన గ్రామ (కాలనీ) నివాసి రైతు ఆవుల శ్రీనివాస రెడ్డి చెందిన 14 బర్రెలు మేత కోసం సమీప ప్రాంతాలైన కుందూ పరిసర ప్రాంతాలలో తిరుగుతూ మేత మేస్తూ నీరు త్రాగడం కోసం కుందూ నది (బైపాస్ బ్రిడ్జీ) దగ్గరకు వెళ్లగా అక్కడ పేరుకు పోయిన గుర్రపు డెక్కా , వేగంగా ప్రవహిస్తున్న నీటిలో ఇరుక్కొని 13 బర్రెలు చనిపోవడం చాలా భాదాకరమని , పాడిపై ఆదారపడిన ఆవుల శ్రీనివాస రెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు ఆధ్వర్యంలో నంద్యాల ఆర్డీఓ కార్యాలయం ఏఓ పుష్పా కుమారి కి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , బీసీ-ఎస్సీఎస్టీ-విద్యార్థి , యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు , ఏపీ స్టూడెంట్స్ జేఏసీ అధ్యక్షులు వేణు మాధవ రెడ్డి , ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ , ఏఐవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ , ఆర్వీఎఫ్ నంద్యాల మండల అధ్యక్షుడు బాలకృష్ణ నాయక్ తదితరులు మాట్లాడుతూ..నంద్యాల టౌన్ , రూరల్ ప్రాంతాలలో వేల మంది ప్రజలు పాడి , పాల ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారనీ , మూగజీవాలు బర్రెలు నీటి కోసం కుందూ తదితర ప్రాతాలలో నీటిని త్రాగుతున్నాయనీ , కుందూ నది చుట్టూ పేరుకుపోయిన గుర్రపు డెక్కా , పాచిని తొలగించాలని , మూగజీవాల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు.

## డాక్టర్ దాల్మిల్ అమీర్ ఆధ్వర్యం లో

# వై యస్ ఆర్ జయంతి వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08:** జనహృదయ నేత మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పరివర్తన లైఫ్ సెంటర్ లోని పిల్లలకు, భోజనాలు,దుస్తులు, బుక్స్ పంపిణీ చేసిన వైసీపీ జిల్లా ఉపా అద్యక్షుడు డా.అమీర్ భాష,కౌన్సిలర్ కిరణ్,సస్య కేబుల్ టీవీ ఎడిటర్ చల్ల మధు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ దాల్ మిల్ అమీర్ భాష మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నంద్యాల పట్టణానికి దగ్గరలో ఉన్న ఎస్సార్ బీసీ నందు లైఫ్ పరివర్తన సెంటర్ లో ఉన్న పిల్లలకు పుస్తకాలు దుస్తులు పంపిణీ చేసి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారు కానీ పేద ప్రజల ను అర్థం చేసుకుని వారికి మంచి పరిపాలనందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి దిగంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అదేవిధంగా తండ్రి బాటలో తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజలకు ఎన్నో సంక్షేమ మన్ననలు పొందుతున్నారని ఈరోజు ఈ పిల్లల మధ్య ఆ మహనీయుడి జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# శ్రీమద్రామాయణం జాతి జీవనాడి.

**శ్రీనివాస రామానుజ దాసు.**

**ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 08:**
భారతదేశపు జీవనాడి శ్రీమద్రామాయణమని, ఈ దేశంలో నివసించే ప్రతి వ్యక్తి శ్రీమద్రామాయణంలోని ఆదర్శ పాత్రలకు అనుగుణంగా జీవించడమే విలువలు కలిగిన జీవన విధానంగా ఈనాటికి ప్రజలందరి విశ్వాసమని నంబూరు శ్రీకాళీ వనాశ్రమం ప్రధానోపన్యాసకులు శ్రీనివాస రామానుజ దాసు ఉద్ఘాటించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తమ్మరాజు పల్లె గ్రామంలోని శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు శ్రీమద్రామాయణంపై సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతు తమ్మరాజు పల్లెలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ద్వారా సనాతన ధార్మిక వ్యాప్తికి విస్తృతమైన కృషి జరుగుతున్నదని అన్నారు. ఉపన్యాసానంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల విజయలక్ష్మి శేషారెడ్డి, ఎం.పి.టి.సి. ముచ్చు వెంకటేశ్వర్లు, కాకర్ల మధు, బత్తుల పార్థసారథి, విశ్రాంత ఆర్.ఐ. వెంకటరామిరెడ్డి, దుబాయి శ్రీను, ముద్దవరం మద్దెన్న, మల్లెల వెంకటసుబ్బయ్యతోపాటు శ్రీ రామేశ్వరస్వామి భజన బృందం పాల్గొన్నారు.

# వర్షా కాలం లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 08:** వర్షాకాలంలో చిన్న చిన్న జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చును. వర్షాకాలంలో ముఖ్యంగా దోమల బెడద ఎక్కువ. దోమ కాటు వల్ల విషజ్వరాలు వస్తాయి కావున దోమల కాటు నుండి కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. విపరీతమైన ఎండల తర్వాత వచ్చే వర్షాకాలం శరీరానికీ, మనసుకీ ఎంతో హాయిగా ఉంటుంది. అయితే వర్షాకాలం, శీతాకాలం, ఎండాకాలం ఇలా సీజన్ ఏదైనా ప్రజల్ని పలు రకాల వ్యాధులు చుట్టుముడుతూనే ఉంటాయి. సహజంగానే సీజన్ మారినప్పుడల్లా సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబు,దగ్గు,తుమ్ములు, వాంతులు, నీళ్ల విరేచనాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యు, మెదడువాపు లాంటి వ్యాధులు సంభవిస్తాయి. కావున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకవేళ అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి తగు చికిత్సను పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.
కొన్ని జాగ్రత్తలు:- ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన చేసిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. వేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలి. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. క్లోరినేషన్ చేసిన నీటినే తీసుకోవాలి. కాచి వడబోసిన నీటినే తాగాలి.
డయేరియా వ్యాధి బారిన పడిన వారికి రోజుకు వీలైనంత ఎక్కువగా నీళ్లు తాగించాలి. శుభ్రమైన చోట మాత్రమే మంచినీటిని పెట్టాలి. అలాగే నీటిపై మూత పెట్టడం మరవొద్దు. మంచినీరు ఉంచిన చోట స్నానం చేయడం, బట్టలు ఉతకడం చేయొద్దు. కాయగూరలు, పండ్లను శుభ్రంగా కడగాలి. సాధ్యమైనంత వరకు అప్పుడే వండిన ఆహారాన్ని తీసుకోవాలి. రాత్రి పూట నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, ముఖ్యంగా మాంసాన్ని తినొద్దు. భోజనం చేసే సమయంలో చేతులను సబ్బుతో కడుక్కోవాలి. అలాగే అలర్జీ కలిగించె లెదర్ వస్తువులకు దూరంగా ఉండండి. వర్షాకాలంలో ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా ఉండాలి. విద్యుత్ వైర్లను గమనించి తగు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# హైవేలపై నిత్యకృత్యంగా ప్రమాదాలు

## అతి వేగమే కారణమంటున్న అధికారులు



విజయవాడ,**జులై 8 ఆంధ్ర ప్రగతి**
ఈ మధ్యరోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నాలుగు వరసల రోడ్లపైనా ప్రమాదాలు తప్పడం లేదు. అతివేగంతో పాటు, మలుపులు, సరైన సూచికలు లేకపోవడం, రోడ్ల మరమ్మత్తుల చేపట్టక పోవడంకూడా కారణంగా చెప్పుకోవాలి. ఎపిలోని పలు రోడ్లు మృత్యు మార్గాలుగా మారుతున్నాయి. తిరుపతి. ప్రకాశం, విజయనగరం, నెల్లూరు ఇలా ప్రతిచోటా ప్రమాదాలు నిత్యకృత్య మయ్యాయి. వీటితో పాటు కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. తరచూ హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదు. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

## రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?



ముంబయి,**జులై 8 ఆంధ్ర ప్రగతి**
అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో
ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

# హిమాచల్ వరదలు..

# 67 మంది ప్రాణాలు కాపాడిన శునకం

**కొండచరియలు విరిగిపడటాన్ని ముందే పసిగట్టిన పెంపుడు కుక్క**

**కుక్క అరుపులతో నిద్రలేచి ఊరిని ఖాళీ చేయించిన యజమాని**

**కళ్ల ముందే నేలమట్టమైన పదుల సంఖ్యలో ఇళ్లు**

**మండి జిల్లా సియాతి గ్రామంలో జూన్ 30న ఈ ఘటన**



హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు సృష్టిస్తున్న విలయం మధ్య, ఓ మూగజీవి 67 మంది ప్రాణాలను కాపాడింది. పెంపుడు కుక్క అరవడంతో పెను ప్రమాదం నుంచి 20 కుటుంబాలు సురక్షితంగా బయటపడ్డాయి. కళ్ల ముందే తమ ఇళ్లు మట్టిలో కలిసిపోయినా, ప్రాణాలతో బయటపడ్డామని గ్రామస్థులు ఊరట చెందుతున్నారు. మండి జిల్లా ధర్మపూర్ ప్రాంతంలోని సియాతి గ్రామంలో జూన్ 30 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.
భారీ వర్షం కురుస్తుండగా, నరేంద్ర అనే గ్రామస్థుడి ఇంట్లో నిద్రిస్తున్న కుక్క అర్ధరాత్రి సమయంలో గట్టిగా అరవడం, ఊళలు వేయడం ప్రారంభించింది. "దాని అరుపులకు నాకు మెలకువ వచ్చింది. వెళ్లి చూడగా ఇంటి గోడకు పెద్ద పగులు కనిపించి, నీరు లోపలికి రావడం మొదలైంది. వెంటనే కుక్కతో పాటు కిందకు పరిగెత్తి, నా కుటుంబ సభ్యులను, ఆ తర్వాత గ్రామస్తులందరినీ నిద్రలేపి సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను" అని నరేంద్ర వివరించారు.వారు గ్రామాన్ని వీడిన కొద్దిసేపటికే కొండచరియలు విరిగిపడి పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. గ్రామం మొత్తం శిథిలాల కింద కూరుకుపోయింది. ప్రాణాలతో బయటపడిన వారంతా ప్రస్తుతం సమీపంలోని నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ ఘటనతో చాలామంది రక్తపోటు, మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. ప్రభుత్వం వారికి రూ. 10,000 తక్షణ సాయం అందించింది.జూన్ 20న రుతుపవనాలు ప్రవేశించినప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష సంబంధిత ఘటనల వల్ల 50 మంది, రోడ్డు ప్రమాదాల్లో 28 మంది సహా మొత్తం 78 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 16 కొండచరియలు విరిగిపడటం, 19 మేఘ విస్ఫోటాలు, 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. అత్యధిక మరణాలు మండి జిల్లాలోనే నమోదయ్యాయి. మరోవైపు, భారత వాతావరణ శాఖ 10 జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరిక జారీ చేసింది.

# సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ

## సాంకేతిక విప్లవంలో ఇదో గేమ్ ఛేంజర్

## బిజినెస్ పార్కులో లోకేశ్ రోడ్ షో



బెంగుళూరు**జులై 8 ఆంధ్ర ప్రగతి** మరో ఆరు నెలల్లో సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఉద్ఘాటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ కేపబిలిటీ- సెంటర్లపై పెట్టుబడులు పెట్టాలని కోరారు. దేశంలో పేరెన్నికగన్న దిగ్గజ జీసీసీ సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేశ్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం అన్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏపీ రాజధాని అమరావతిలో మరో ఆరు నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. మరోవైపు విశాఖ మహానగరం ఐటీ హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# నైపుణ్యాలు ఉంటున్నా..

# ఆవిష్కరణలు ఏవీ

## మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు

## బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు



న్యూఢిల్లీ,**జులై 8 ఆంధ్ర ప్రగతి**
దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో
అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యా విధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానీకి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్‌ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# వింబుల్డన్‌లో మెరిసిన కోహ్లీ, అనుష్క



క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న విరాట్ కోహ్లీ, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ దంపతులు ఇప్పుడు టెన్నిస్ అభిమానులను కూడా ఆకట్టుకుంటున్నారు. ఇటీవల లండన్‌లోని వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ 1 టెన్నిస్ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను వీక్షించడానికి వారు హాజరయ్యారు. జొకోవిచ్‌కి మద్దతుగా రాయల్ బాక్స్‌లో కూర్చున్న విరుష్క దంపతుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వింబుల్డన్ 2025లో భాగంగా జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో నోవాక్ జొకోవిచ్ ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్‌తో తలపడ్డాడు. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. జొకోవిచ్ మొదటి సెట్‌ను 1-6తో కోల్పోయినప్పటికీ, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని తదుపరి మూడు సెట్లను 6-4, 6-4, 6-4తో గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. ఈ అద్భుతమైన విజయాన్ని విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ ఎంతో ఉత్సాహంగా వీక్షించారు. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వారి స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కోహ్లీ టాన్ బ్రౌన్ బ్లేజర్, తెల్ల షర్ట్, నమూనా గ్రే టైతో డ్యాపర్‌గా కనిపించాడు. అనుష్క శర్మ తెల్లటి బ్లేజర్‌తో, సింపుల్ మేకప్‌తో ఎలిగెంట్‌గా మెరిసింది. వారిద్దరూ వింబుల్డన్ వాతావరణానికి తగ్గట్టుగా సాంప్రదాయ దుస్తులలో వచ్చి అందరి ప్రశంసలు పొందారు. జొకోవిచ్ విజయం పట్ల విరాట్ కోహ్లీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ కూడా పెట్టాడు. "ఎంత అద్భుతమైన మ్యాచ్. గ్లాడియేటర్‌కు ఎప్పటిలాగే ఇది సులభమైన పని" అని జొకోవిచ్‌ను ఉద్దేశించి రాశాడు. ఈ వ్యాఖ్యలు జొకోవిచ్‌తో కోహ్లీకి ఉన్న స్నేహబంధాన్ని, అతని ఆట పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తున్నాయి. కాగా, విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వింబుల్డన్‌కు రావడం ఇదే మొదటిసారి కాదు. పదేళ్ల క్రితం 2015లో కూడా ఈ జంట ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను వీక్షించారు. అప్పటి, ఇప్పటి ఫోటోలను పోలుస్తూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి లండన్‌లో ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వింబుల్డన్ పర్యటన కూడా అందులో భాగమే. క్రికెట్, బాలీవుడ్ రంగాలకు చెందిన ఈ ప్రముఖ జంట వింబుల్డన్‌లో సందడి చేయడంతో, టెన్నిస్ ప్రపంచంలో కూడా వీరు హాట్ టాపిక్‌గా మారారు. వారి అభిమాన క్రీడాకారుడికి మద్దతు ఇవ్వడానికి వారు చూపిన ఆసక్తి, వారి స్టైలిష్ లుక్‌లు ఎందరినో ఆకట్టుకున్నాయి.

## లార్డ్స్‌లో శుభమన్ గిల్ చరిత్ర సృష్టిస్తారా ..?



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10న మొదలవుతుంది. ఈ మ్యాచ్ క్రికెట్ మక్కాగా పిలుచుకునే లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌లో పైచేయి సాధిస్తుంది కాబట్టి, రెండు జట్లకు ఈ మ్యాచ్ చాలా ముఖ్యం. మొదటి టెస్ట్‌లో ఇంగ్లాండ్ 5 వికెట్లతో గెలిచింది. కానీ రెండో టెస్ట్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించి కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పుడు రెండు జట్లు మూడో మ్యాచ్ కోసం రెడీ అవుతున్నాయి. లార్డ్స్‌లో మ్యాచ్ జరుగుతుంది కాబట్టి తామే గెలుస్తామని ఇంగ్లాండ్ టీమ్ నమ్మకంతో ఉంది. ఎందుకంటే, ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు కేవలం మూడు సార్లు మాత్రమే గెలిచింది. 1932 నుంచి లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఇప్పటివరకు మూడు విజయాలే వచ్చాయి. లార్డ్స్ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లలో గెలిచింది, 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. మిగిలిన 12 మ్యాచ్‌లలో భారత జట్టు ఓడిపోయింది. ఈ గణాంకాలను చూస్తే లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు అనిపిస్తుంది. అయితే లార్డ్స్ మైదానంలో ఆడిన చివరి మూడు టెస్ట్ మ్యాచ్‌లలో టీమిండియా 2 మ్యాచ్‌లలో గెలిచింది. కాబట్టి ఈసారి కూడా భారత జట్టు నుంచి మంచి ప్రదర్శనను ఆశించవచ్చు. ముఖ్యంగా 2021లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా చరిత్ర సృష్టించింది. 2021లో జరిగిన ఆ మ్యాచ్‌లో టీమిండియా తరపున కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడారు. రాహుల్ 134 పరుగులు చేయగా, మహ్మద్ సిరాజ్ 8 వికెట్లు తీసి ఆ గొప్ప విజయాన్ని అందించారు. ఇప్పుడు రాహుల్, సిరాజ్ ఇద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో రాహుల్ సెంచరీ చేసి మెరిస్తే, మహ్మద్ సిరాజ్ ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాబట్టి వీరిద్దరి నుంచి లార్డ్స్ మైదానంలో మంచి ఆటను ఆశించవచ్చు. దీని ద్వారా మరోసారి క్రికెట్ కాశీలో మన టీమిండియా విజయ పతాకాన్ని ఎగురవేస్తుందని ఆశిస్తున్నారు. 1986: కపిల్ దేవ్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్ జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించి లార్డ్స్ మైదానంలో మొదటి విజయాన్ని నమోదు చేసింది. ✓ 2014: మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో భారత జట్టు ఇంగ్లాండ్‌ను 95 పరుగుల తేడాతో ఓడించింది. ✓ 2021: విరాట్ కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా అద్భుతమైన ఆటతీరుతో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది. ఇప్పుడు శుభమన్ గిల్ నాయకత్వంలో యువ భారత జట్టు లార్డ్స్ మైదానంలో ఆడేందుకు సిద్ధంగా ఉంది. దీని ద్వారా క్రికెట్ మక్కాలో భారత జట్టుకు నాలుగో విజయాన్ని అందిస్తారా అనేది వేచి చూడాలి.

# పెళ్లి పేరుతో నమ్మించి లైంగిక వేధింపులు




క్రికెటర్ యష్ దయాల్‌పై కేసు నమోదు చేశారు. ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు యశ్ దయాల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యశ్ దయాల్ గత కొంతకాలం నుంచి తనను శారీరక, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపణలు చేసింది. ఆదివారం అర్ధరాత్రి ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు ముఖ్యమంత్రి ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో ఈ విషయాన్ని లేవనెత్తడంతో పోలీసులు ప్రాథమికంగా వివరాలు సేకరించిన తరువాత బౌలర్ యశ్ దయాల్ పై చర్యలు చేపట్టారు. మహిళ యష్ దయాల్‌తో ఐదు సంవత్సరాలుగా సంబంధం కలిగి ఉంది. క్రికెటర్ పెళ్లి చేసుకుంటానని తనను నమ్మించి మోసం చేశాడని ఆరోపించారు. ప్రేమ పేరుతో మోసం చేసిన తను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. తాను యశ్ దయాల్ కుటుంబానికి తెలుసునని, క్రికెటర్ ను కూడా తన కుటుంబసభ్యులకు పరిచయం చేశానని చెప్పింది. యశ్ దయాల్ కుటుంబం సైతం తనను "కోడలిగా" అంగీకరించారని, దాంతో తన నమ్మకం రెట్టింపు అయిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. కానీ శారీరక అవసరాలు తీర్చుకున్నాక, పెళ్లి చేసుకోకుండా వెూసం చేశాడని ఘజియాబాద్‌కు చెందిన యువతి ఆరోపించింది..కొన్ని రోజుల కిందట బాధితురాలు ఫిర్యాదు చేయగా.. ఆమె నుంచి వివరాలు సేకరించిన పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 69 కింద యశ్ దయాల్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కుటుంబం తనను అంగీకరించడంతో పెళ్లి పేరుతో తనతో లైంగిక సంబంధం పెట్టుకుని.. ఇప్పుడు ముఖం చాటేస్తున్నాడని యశ్ దయాల్‌పై మహిళ సంచలన ఆరోపణలు చేసింది. బాధితురాలి ప్రకానం.. యశ్ దయాల్ పలువురు మహిళలతో సంబంధం కలిగి ఉన్నాడు. తనతో పాటు పలువురు యువతులను పెళ్లి పేరుతో యశ్ దయాల్ మోసం చేశాడు. సహాయం కోసం మహిళా హెల్ప్‌లైన్ 181కి ఫోన్ చేశానని ఆమె పేర్కొంది. పోలీస్ స్టేషన్ ఈ విషయం ముందుకు సాగలేదు. దాంతో తనకు న్యాయం చేయాలని ఆమె ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించింది. తన వాదనలకు మద్దతుగా ఫోటోలు, కాల్ రికార్డులు, ఇతర ఆధారాలను పోలీసులతో పంచుకున్నానని మహిళ పేర్కొంది. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎంవో అధికారులను ఆదేశించింది. ప్రేమ, పెళ్లి పేరుతో ఇంకెంత మంది మహిళల జీవితాలతో యశ్ దయాల్ ఆడుకుంటున్నాడోనని బాధితురాలు అంటోంది..కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహిళ సాక్ష్యాలను, వాంగ్మూలాన్ని పరిశీలించిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. అయితే, యష్ దయాల్‌ను ఇప్పటివరకు అదుపులోకి తీసుకోలేదు. తదుపరి ధృవీకరణ, విధానపరమైన చర్యల తర్వాత ఏదైనా అరెస్టు చేస్తామని దర్యాప్తు అధికారులు తెలిపారు. న్యాయం కోసం, గౌరవం కోసం పోరాడటానికి తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు బాధితురాలు చెప్పారు. ఇది ప్రతీకారేచ్ఛతో చేసిన పని కాదని ఫిర్యాదుదారు స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న ఇతర మహిళలకు ధైర్యాన్ని ఇవ్వాలని బయటకు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.


# ఓటమిపై స్టోక్స్ కుంటిసాకులు



ఇండియాతో జరిగిన రెండో టెస్టులో 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లాండ్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో బర్మింగ్ హామ్ వేదికపై తన ఫస్ట్ ఎవర్ విక్టరీని టీమిండియా నమోదు చేసింది. అయితే మ్యాచ్ ముగిశాక ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఓటమిపై తన అక్కసును వెల్లగక్కాడు. బర్మింగ్ హామ్ పిచ్ ఉపఖండపు పిచ్ ను పోలి ఉందని, అందుకే తాము ఓడిపోయామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. ఉపఖండపు పిచ్ లపై రెగ్యులర్ గా టీమిండియా ప్లేయర్లు ఆడతారని, తమకు అంతగా అలవాటు లేకపోవడంతో తేలిపోయామని పేర్కొన్నాడు. నిజానికి తొలి టెస్టులో అనూహ్య విజయంతో రెండో టెస్టులో విజయగర్వంతో ఇంగ్లాండ్ బరిలోకి దిగింది. అయితే చక్కని ప్రణాళికతో బరిలోకి దిగిన భారత్ అద్భుత విజయం సాధించింది. తాజాగా ఇలా పిచ్ పై నిందలు వేసి, తమ తప్పు లేదని స్టోక్స్ చెప్పడంపై భారత ఫ్యాన్స్ మండి పడుతున్నారు. ఇండియాలో ఓడిపోయినా, ఇంగ్లాండ్ లో ఓడిపోయినా ఉపఖండపు పిచ్ ల వల్లే ఓడామని ఎలా చెబుతున్నారని విమర్శించారు. నిజానికి బ్యాటింగ్ వైఫల్యంతోనే ఈ టెస్టులో ఇంగ్లాండ్ ఓడిపోయింది. ముఖ్యంగా ఓపెనర్లపై అధికంగా ఆధారపడటం ఆ జట్టు కొంపముంచుతోంది. అలాగే స్టోక్స్ కూడా ఫామ్ లో లేక పోవడం మైనస్ పాయింట్ గా మారింది. అలాగే కీలక బౌలర్లు మార్క్ వుడ్, అట్కిన్సన్ గాయాలతో దూరం కావడం, జోఫ్రా ఆర్చర్ అందుబాటులో ఉన్నా తొలి టెస్టు విజయగర్వంతో తనను వాడుకోకపోవడం ఆ జట్టు ఓటమికి కారణాలుగా చెప్పవచ్చు. ఇక ఉపఖండపు పిచ్ లపై స్పిన్నర్లు పండుగ చేసుకుంటారు. రెండు ఇన్నింగ్స్ లలో కలిపి భారత స్పిన్నర్లకు రెండు వికెట్లు మాత్రమే వచ్చాయి. మరోవైపు ఇంగ్లాండ్ స్పిన్నర్లే ఎక్కువ వికెట్లు తీయడం విశేషం. ఏదేమైనా ఆడలేక మద్దెల ఓడెను అన్నట్లు తమ బ్యాటింగ్ వైఫల్యంపై దృష్టి పెట్టకుండా, నిందను పిచ్ పైకి నెట్టడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇక ఈనెల 10 నుంచి లార్డ్స్ మైదానంలో మూడో టెస్టు ప్రారంభమవుతుండటంతో ఆ వేదికలో ఎలాంటి పిచ్ ను రూపొందిస్తారోనని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# మూడో టెస్ట్‌పై సర్వత్రా ఉత్కంఠ!

- లార్డ్స్‌లో జూలై 10న ప్రారంభం
- లార్డ్స్ పిచ్ పేసర్లకు అనుకూలం
- భారీ స్కోర్లు కష్టమేనంటున్న నిపుణులు



భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌లే హవా కొనసాగించారు. రెండు మ్యాచ్‌ల్లోనూ పరుగుల వరద పారించారు. చాలా మంది ఆటగాళ్లు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశారు. రెండు మ్యాచ్‌లు అయ్యాక సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు మూడో టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో ఆడాలి. మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు నమోదయ్యాయి. మరి మూడో మ్యాచ్‌కు ముందు లార్డ్స్ పిచ్ ఎలా ఉండబోతుందో వివరంగా ఈ కథనంలో తెలుసుకుందాం. మొదటి టెస్ట్ లీడ్స్ మైదానంలో జరిగింది. ఇందులో భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 465 పరుగులు చేసింది. భారత్ రెండో ఇన్నింగ్స్ 364 పరుగులకే ముగిసింది. ఇంగ్లాండ్ 373 పరుగులు చేసి 5 వికెట్లతో మ్యాచ్ గెలిచింది. ఈ విధంగా మొదటి మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు నమోదయ్యాయి. రెండో మ్యాచ్‌లో టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 407 పరుగులు చేసింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ ఇంగ్లాండ్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు, రెండో మ్యాచ్‌లోని నాలుగు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1,692 పరుగులు నమోదయ్యాయి. ఇలా ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో కలిపి మొత్తం 3,365 పరుగులు వచ్చాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఇప్పటివరకు మొత్తం 11 సెంచరీలు నమోదయ్యాయి. మూడో టెస్ట్ కోసం లార్డ్స్ పిచ్‌పై మంచి మోతాదులో గడ్డి కనిపిస్తోంది. లార్డ్స్ మైదానం పిచ్‌పై గడ్డి ఉండడం వల్ల ఫాస్ట్ బౌలర్లకు మంచి స్వింగ్ లభిస్తుంది. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల అసాధారణమైన బౌన్స్ కూడా కనిపించవచ్చు. దీనివల్ల మ్యాచ్ ప్రారంభంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, పిచ్ పాతబడుతున్న కొద్దీ బ్యాటింగ్ చేయడం ఈజీ అవుతుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 310 పరుగులు. లార్డ్స్ చరిత్రలో ఇప్పటివరకు 344 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఏ జట్టు కూడా ఛేదించలేదు . అంటే, ఈ పిచ్ బౌలర్లకు ముఖ్యంగా పేసర్లకు కొంత అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. అయినా, బ్యాట్స్‌మెన్‌లు నిలబడితే భారీ స్కోర్లు చేసే అవకాశం లేకపోలేదు.

# జిమ్ కు వెళ్లడం మానేశాకే బరువు తగ్గా..



శరీరంలో పేరుకుపోయిన అదనపు బరువును వదుల్చుకోవాలంటే క్రమం తప్పకుండా జిమ్ కు వెళుతూ చెమటోడ్చాల్సిందేనని నిపుణులు చెబుతుంటారు. అయితే, తాను మాత్రం జిమ్ కు వెళ్లడం మానేశాకే బరువు తగ్గానని బాలీవుడ్ నటి విద్యాబాలన్ చెప్పారు. దీనికి కారణం తన శరీరంలోకి చేరింది కొవ్వు కాదు, వాపు కావడమేనని వివరించారు. చెన్నైకి చెందిన ఓ సంస్థ సూచించిన ప్రత్యేక డైట్ ఫాలో అవుతూ బరువు తగ్గానని తెలిపారు. దాదాపు ఏడాదిగా తాను జిమ్ కు వెళ్లకుండా, ఎలాంటి వ్యాయామం చేయకుండానే స్లిమ్ గా మారినట్లు వివరించారు.కెరీర్ ఆరంభం నుంచి తన బరువు విషయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న 46 ఏళ్ల విద్యా బాలన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. గతంలో సన్నబడటానికి డైట్లు మార్చినా, కఠినమైన వర్కవుట్లు చేసినా ఫలితం తాత్కాలికమేనని, మళ్లీ బరువు పెరిగేదని గుర్తుచేసుకున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఈ ఏడాది మొదట్లో చెన్నైకి చెందిన ‘అమురా’ అనే న్యూట్రిషనల్ గ్రూప్‌ను సంప్రదించినట్లు ఆమె తెలిపారు. తన శరీరంలో పేరుకుపోయింది కొవ్వు కాదని, అది కేవలం ఇన్ఫ్లమేషన్ (శరీరంలో ఒక రకమైన వాపు) అని వారు చెప్పినట్లు వెల్లడించారు. “వారు నాకోసం ఇన్ఫ్లమేషన్‌ను తొలగించే ప్రత్యేకమైన డైట్‌ను సూచించారు. అది నాకు అద్భుతంగా పనిచేసింది. బరువు అమాంతం తగ్గిపోయింది” అని విద్యాబాలన్ వివరించారు.ఆ డైట్ మొదలుపెట్టిన తర్వాత తనను ఏడాది పాటు వ్యాయామం చేయవద్దని కూడా ఆ సంస్థ సూచించినట్లు ఆమె చెప్పారు. “ఈ ఏడాది మొత్తం నేను అస్సలు వర్కవుట్ చేయలేదు. అయినా అందరూ చాలా స్లిమ్‌గా మారావని అంటున్నారు. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను” అని అన్నారు. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఇదే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడంలేదన్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కొక్కలాగా ఉంటుందని, దానిని గౌరవించాలని విద్యా బాలన్ చెప్పారు.

# ఎట్టకేలకు ఒటిటిలోకి ‘భైరవం’..

%మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ కలిసి నటించిన యాక్షన్ డ్రామా చిత్రం ‘భైరవం’ . విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకుడు. తమిళంలో సూపర్‌హిట్‌గా నిలిచిన ‘గరుడన్’ అనే సినిమా రీమేకే ఈ చిత్రం. ఈ ఏడాది మే 30న ఈ సినిమా విడుదలైంది. అయితే దాదాపు నెలన్నర రోజుల తర్వాత ఈ సినిమా ఒటిటిలో రానుంది. ప్రముఖ ఒటిటి సంస్థ ‘జీ5’లో ఈ సినిమా జూలై 18వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని జీ5 అధికారికంగా ప్రకటించింది. ఇందకు సంబంధించి ఓ చిత్రానికి సంబంధి ఓ గ్లింప్స్‌ని పోస్ట్ చేసింది.ఇక ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాలా సంగీతం అందించగా.. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ఈ సినిమాను నిర్మించారు. హీరోయిన్లుగా ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్లుగా నటించారు. అలనాటి నటి జయసుధ కీలక పాత్రలో ఈ సనిమాలో కనిపించారు. మరి థియేటర్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయిన ఈ సినిమా ఒటిటిలో ప్రేక్షకుల మనస్సు దోచుతుందో..? లేదో..?




## మాస్ మహారాజా రవితేజ సోదరుడు కుమారుడు గ్రామీణ యాక్షన్ డ్రామా‘మారెమ్మ’




మాస్ మహారాజా రవితేజ సోదరుడు రఘు కుమారుడు మాధవ్ రూరల్ రస్టిక్ మూవీ ‘మారెమ్మ’ తో హీరోగా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమాకు మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోక్ష ఆర్ట్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు తమ ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్నారు. సోమవారం మేకర్స్ ఈ చిత్రం ఇంపాక్ట్ ఫుల్ టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రెండింటినీ రిలీజ్ చేశారు. ఇది పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా ఉంటుందని హామీ ఇస్తోంది. ఫస్ట్ లుక్ మాధవ్‌ను రూరల్ అవతార్‌లో పరిచయం చేస్తుంది. చెక్డ్ షర్ట్, లుంగీ ధరించి, మెడలో క్యాజువల్‌గా చుట్టుకున్న టవల్‌తో, మాధవ్ రగ్గడ్ రూరల్ హీరోగా కనిపించారు. అతని చెదిరిన జుట్టు, గడ్డం ఆ పాత్రకు పర్ఫెక్ట్‌గా సరిపోయింది. పోస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంచబడిన ఒక గేదెబలం, ఆధిపత్యాన్ని సూచిస్తుంది. ఈ చిత్రంలో మాధవ్ సరసన దీపా బాలు కథానాయిక గా నటిస్తోంది.

# సంగీత దర్శకుడు కీరవాణి తండ్రి శివశక్తి దత్త కన్నుమూత



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి, ప్రముఖ గేయ రచయిత, స్క్రీన్ రైటర్ శివశక్తి దత్త (92) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.శివశక్తి దత్త కేవలం కీరవాణి తండ్రిగానే కాకుండా, తెలుగు చిత్ర పరిశ్రమలో రచయితగా తనదైన ముద్ర వేశారు. ‘బాహుబలి’, ‘ఆర్ఆర్ఆర్’, ‘చత్రపతి’, ‘సై’, ‘రాజన్న’, ‘హనుమాన్’ వంటి అనేక విజయవంతమైన చిత్రాలకు ఆయన అద్భుతమైన పాటలు రాశారు. అంతేకాకుండా కొన్ని సినిమాలకు స్క్రీన్ రైటర్‌గా కూడా ఆయన సేవలు అందించారు.

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి శివశక్తి దత్త పెద్దనాన్న అవుతారు. రాజమౌళి తండ్రి, ప్రముఖ కథా రచయిత వి. విజయేంద్ర ప్రసాద్‌కు ఈయన స్వయానా సోదరుడు. శివశక్తి దత్త మరణంతో కీరవాణి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన మరణంతో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సత్యభామగా చేయడం లక్కీగా భావిస్తున్నా



కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ’ఓ భామ అయ్యో రామ’.మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కథానాయిక మాళవిక మనోజ్ పాత్రికేయులతో మాట్లాడుతూ “దర్శకుడు రామ్ ‘ఓ భామ అయ్యో రామ’ కథ చెప్పగానే నాకు ఎంతో నచ్చింది. ఈ సినిమాలో నా నిజ జీవితానికి ఎలాంటి పోలికలు లేని సత్యభామ పాత్ర చేశాను. నాకు తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను. ఈ సినిమాలో కోసం నాకు స్విమింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక నేను భయపడుతూనే స్విమింగ్ చేశాను.నాకు ఎంతో భయమేసిన సినిమా కోసం చేశాను. సుహాస్ ఎంతో హార్డ్‌వర్క్ చేస్తాడు. సినిమా సెట్‌లో సినిమా కోసం మాత్రమే మాట్లాడతాడు. ఈ సినిమాలోని లవ్ సన్నివేశాల్లో ఫీల్ కొత్తగా ఉంటుంది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్ అవుతారు. ఈ సినిమా చేయడం, ఇలాంటి పాత్ర లభించడం, సత్యభామ పాత్ర చేయడం నేను ఎంతో లక్కీగా భావిస్తున్నాను. నాకు ఎప్పుడూ, డిఫరెంట్‌గా చాలెంజింగ్ (%జష్ఠుశ్రీశ్రీవఅస్త్రఅఅస్త్ర ఎఅటటవతీవట్%) పాత్రలు చేయాలని ఉంటుంది. ప్రతి సినిమాలో రొటీన్ పాత్రలు చేస్తే నాకే కాదు ఆడియన్స్‌కు కూడా బోర్ కొడుతుంది. నన్ను నేను ప్రతి సినిమాలో వైవిధ్యమైన పాత్రల్లో చూసుకోవడమే నాకు ఇష్టం”అని అన్నారు.

# కింగ్డమ్ డేట్ ఫిక్స్.. రికార్డులు తగలబెట్టే ప్లాన్..!




విజయ్ దేవరకొండ గౌతం తిన్ననూరి కాంబినేషన్ లో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో వస్తున్న సినిమా కింగ్డమ్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమా రిలీజ్ డేట్ పై మొన్నటిదాకా కన్ ఫ్యూజన్ ఏర్పడింది. జూన్, జూలై ఈ రెండు నెలల్లోనే సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకున్నారు. జూన్ 30 నుంచి సినిమా వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్ చెప్పలేదు. విజయ్ ఫ్యాన్స్ కింగ్డమ్ రిలీజ్ ఎప్పుడూ అంటూ ఎటాక్ చేయడం మొదలు పెట్టారు.ఇన్ని విషయాల మధ్య ఫైనల్ గా కింగ్డమ్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు మేకర్స్. జూలై 31న కింగ్డమ్ రిలీజ్ ఫిక్స్ చేశారు. అంతేకాదు రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ కోసం ఒక టీజర్ ని కూడా వదిలారు మేకర్స్. కింగ్డమ్ సినిమాపై విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ స్పెషల్ ఇంట్రెస్ట్ గా ఉన్నారు. సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా అంచనాలు పెంచింది. విజయ్ దేవరకొండ కింగ్డమ్ తో సూపర్ కంబ్యాక్ ఇస్తాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. విజయ్ తో అమ్మడి జోడీ కూడా అదిరిపోయేలా ఉంది. ఆల్రెడీ వీరిద్దరి మధ్య వచ్చిన ఒక సాంగ్ కూడా సూపర్ హిట్ అయ్యింది. కింగ్డమ్ కి అనిరుద్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అంటున్నారు. రిలీజైన సాంగ్స్, టీజర్ లో బిజిఎం అన్నీ కూడా అనిరుద్ మార్క్ ని చూపిస్తున్నాయి. ఇక విజయ్ దేవరకొండ కింగ్డమ్ యాక్షన్ సీన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సినిమా లో విజువల్స్ అన్నీ చాలా బాగున్నాయి. తప్పకుండా ఫ్యాన్స్ కి ఒక మంచి మాస్ ఫీస్ట్ అందించేలా ఈ సినిమా ఉంటుందనిపిస్తుంది. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి డైరెక్ట్ చేసిన సినిమాగా కింగ్డమ్ పై భారీ హైప్ ఉంది. మరి ఈ అంచనాలను సినిమా అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. విజయ్ దేవరకొండ మాత్రం కింగ్డమ్ తో మరోసారి తన బాక్సాఫీస్ స్టామినా ప్రూవ్ చేసుకోవాలని ఫిక్స్ అయ్యాడు. టీజర్, సాంగ్స్ లోని మాస్ కంటెంట్ చూస్తే నిజంగానే విజయ్ కోరుకునేలా సూపర్ హిట్ కాదు కాదు బ్లాక్ బస్టర్ వైబ్ కనిపిస్తుంది.